RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -177 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 20 ఏప్రిల్ 2025



# మెగా డీఎస్సీ నోటిఫికేషన్

## నేటి నుంచి మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు

## జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో పరీక్షలు



అమరావతి, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:

ఆంధ్రప్రదేశ్లో లక్షలాదిమంది అభ్యర్థులు ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ ఎట్టకేలకు రానే వచ్చింది. శనివారం రాత్రి పాఠశాల విద్యా శాఖ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించింది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ విధానంలో ఆన్లైన్ పరీక్ష నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. మెగా డీఎస్సీకి సంబంధించినపూర్తి సమాచారం, జీవో వివరాలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, సిలబస్, పరీక్ష షెడ్యూల్, నోటిఫికేషన్ తదితర వివరాలు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్ నందు అందుబాటులో ఉంటాయని విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అన్ని పరీక్షలు నిర్వహించన తర్వాత తుది కీ విడుదల, అభ్యంతరాలు స్వీకరణ వంటి ప్రక్రియ చేపట్టనున్నారు. జులై 28, 29 తేదీల్లో మెరిట్ జాబితా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# 8 గంటల పాటు

## మిథున్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ అధికారులు

**ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు**
**విచారణ ముమ్మరం చేసిన సిట్**
**మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్**



అమరావతి, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:
ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.

ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం.విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.


2లో

## ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాల కోసమే జపాన్ పర్యటన

**"తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ సంస్థలతో విజయవంతమైన చర్చలు**

**జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ జపాన్‌కు చెందిన టెర్న్ గ్రూప్ రాజ్ గ్రూప్ లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోమిగతాది 2లో...

# మరోమారు హైడ్రా దూకుడు

**ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత**

**-మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు**


2లో

## జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

**కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు**

**గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి**



గుంటూరు,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:
కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. మిగతాది 2లో...

## రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

**రాష్ట్ర వైద్య ఆరోగ్యం, శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**


6లో

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు

- ఎన్నికను బహిష్కరించిన వైకాపా

-మేయర్ రేసులో పీలా శ్రీనివాస్


2లో

## బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్య తీవ్రంగా స్పందించిన భారత్

**దినాజ్‌పూర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య**

**ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్**

**మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందన్న భారత్**


2లో

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాల కోసమే జపాన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1%-%2 సంవత్సరాల్లో జపాన్‌లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి.

టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే TERN గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ మరియు నియామకాలలో TOMCOMతో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను



అందించే లక్ష్యాన్ని ఈ ఒప్పందాలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. అనంతరం జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ కు పరిశ్రమలు రావాలి తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని ఆయన అన్నారు రాష్ట్రము అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధికి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టామని ఆయన చెప్పారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను గమనిస్తున్నాం, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన. అవసరం ఉందని ఆయన అన్నారు మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల వంటి ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ఐటీ, ఫార్మా వంటి రంగాల్లో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించాలని చెప్పారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులు, టోక్యో నగరంలో స్థిరపడిన ప్రవాస తెలుగు వారు పాల్గొన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

## ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత -మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న



సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

## ఓటింగ్‌లో పాల్గొన్న 74మంది కూటమి సభ్యులు - ఎన్నికను బహిష్కరించిన వైకాపా -మేయర్ రేసులో పీలా శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరుకావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టి అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి.. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు..? డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం.. 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా.. డిప్యూటీ- మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది.. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి.. కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్‌పేర్లను పంపించనుంది ప్రభుత్వం.. ఈ పక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు.. మరోవైపు.. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు... జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం.. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు.. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

-------------

# బిసిల వెన్నువిరిచన చంద్రబాబు

## వైకాపా బిసి విభాగం సదస్సులో సజ్జల

అమరావతి,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసిల వెన్ను విరిచిన ఘనుడని, జగన్ హయాంలోనే వారికి న్యాయం జరిగిందని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బిసి విభాగ సమావేశం శనివారం జరిగింది. మహాత్మా జ్యోతిభాపూలే, మాజీ సిఎం వైఎస్ఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతపురంలో హత్యకు గురైన కురుబ లింగమయ్యకు సంతాపం ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సజ్జల మాట్లాడుతూ.. సామాజికంగా జగన్ బిసిలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. కూటమి పార్టీలు మాత్రం వారి ఆత్మ గౌరవాన్ని కాలరాస్తున్నాయని తెలిపారు. కూటమి దౌర్భాగ్య పాలనపై బిసిలు తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు నియంతృత్వ విధానాలతో ఆర్గనైజ్డ్ నేరాలు చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని తెలిపారు. బిసి మేయర్‌ను పదవి నుండి తప్పించారని పేర్కొన్నారు. బలం లేకపోయినా ప్రలోభాలకు గురిచేస్తున్నారని, బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ.. కూటమి పాలనలో అణగారిన వర్గాలపై అరాచకాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. బిసిలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా చూస్తే.. జగన్ వెన్నెముకలా భావించారని తెలిపారు. బిసిసెల్ వర్కింగు ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ.. కూటమి పార్టీలకు బిసిల సత్తా ఏమిటో చూపించాలని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. పూలే ఆశయాలను జగన్ కొనసాగించారని తెలిపారు. మాజీ మంత్రి



కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి మోసాలను బయటపెట్టాలని కోరారు. మాజీ డిప్యూటీ- సిఎం ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో బిసిలు ఆత్మగౌరవంతో బతికారని, నేడు భయంతో బతుకుతున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు లేళ్ల ఆప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

## 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

అమరావతి, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:

ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు- శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు- ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం

అమరావతి, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:



ఈ నెల 25న గగనతలంలో ఓ అందమైన, మహా అద్భుతం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడించింది. ఏప్రిల్ 25న తెల్లవారుజామునకు ముందు శు క్రుడు, శని... చందమామ (నెలవంక)కు అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు... 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. సూర్యోదయానికి ముందు అతి తక్కువ సమయం మాత్రమే కనిపించనున్న ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండడంతో వాటిని మాములుగా వీక్షించవచ్చు. అయితే, స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి.

# బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్య తీవ్రంగా స్పందించిన భారత్

బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించనట్లు వైద్యులు ధృవీకరించారు.

# అవిశ్వాసం గెలిచినా..విశ్వాసం కోల్పోయారు

## మేయర్ పీఠంతో భూములు కాజేసే యత్నం

## మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: గ్రేటర్ విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి దక్కించుకున్నా ప్రజల మనసుల్లో మాత్రం కూటమి ఓడిందని మాజీమంత్రి వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని అప్పనంగా భూములు దోచుకునే కార్యక్రమంలో కూటమి నేతలు ఉన్నారని విమర్శించారు. వైసీపీ మేయర్‌పై అవిశ్వాస పరీక్షలో ఓటమిపాలయ్యారు.. అయితే, మేయర్ మీద అవిశ్వాసం గెలిచారు.. కానీ, విశాఖ ప్రజల మనసుల్లో విశ్వాసం కోల్పోయారు అంటూ వ్యాఖ్యానించారు. విశాఖ మేయర్ ఎన్నికల్లో పరిణామాలపై ఆయన స్పందిస్తూ.. బలం లేకుండా అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారని.. ధర్మం, న్యాయం గురించి మాట్లాడే హక్కు కూటమి నాయకులకు లేదని దుయ్యబట్టారు.. అయితే విప్ ఉల్లంఘించిన వారి పదవులు పోవడం ఖాయం అన్నారు.. యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు మా నాయకుడు జగన్.. మేయర్ పదవి ఇచ్చారు.. కానీ, ప్రత్యేక విమానాలు ఏర్పాటు- చేస్తామని ప్రలోభ పెట్టారని మండిపడ్డారు. ఇక, 99 పైసలకే విశాఖ భూములను ఇష్టానుసారంగా కట్టబడుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 ఏప్రిల్ 2025

# హజ్ -2025 ఏర్పాట్లపై తెలుగు రాష్ట్రాల సమన్వయ సమావేశం

## ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ సలహాదారుడు షబ్బీర్ అలీ సమీక్ష

**తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులు హాజరు**

**హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**ప్రభుత్వ ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**



**అమరావతి ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:** హజ్-2025 యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల సమన్వయ కమిటీ సమావేశం శనివారం హైదరాబాదులో జరిగింది. తెలంగాణ సచివాలయంలో ఏపీ న్యాయ, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అధ్యక్షతన హజ్ ఏర్పాట్లపై సమీక్షించారు. హైదరాబాదు ఎంబార్కేషన్ సెంటర్ నుంచి హజ్ కు ఏపీ నుంచి యాత్రికుల ప్రయాణం ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వసతి ఏర్పాట్లపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక పర్యవేక్షణ కు కార్యాచరణ చేపట్టారు.ఏపీ హజ్ యాత్రికులకు ఏంబార్కేషన్ కేంద్రాల వద్ద అన్ని వసతుల ఏర్పాట్లపై దృష్టి సారించాలనే ఆదేశాలతో మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖలు సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకునేందుకు ముందుగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించినట్లు ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

### హజ్ యాత్ర విజయవంతం కోసం పకడ్బందీగా ఏర్పాట్లు

2025 హజ్ యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నేతృత్వంలో ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి.హెచ్. శ్రీధర్, తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, ఏపీ హజ్ కమిటీ సభ్యుడు షేక్ హసన్ బాషా, తెలంగాణ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి సాజిద్ హుస్సేన్, ఏపీ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి ఎస్.ఎం.డి. గౌస్ పీర్, ప్రత్యేక అధికారి కె. యాకూబ్ బాషా తదితర రెండు రాష్ట్రాల సంబంధిత అధికారులు పాల్గొని ఏర్పాట్లపై కీలకమైన నిర్ణయాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేశారు. హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.నోడల్ అధికారులను నియమించడం, స్పష్టమైన పికప్, డ్రాప్-ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని నిర్ణయించారు. ఎంబార్కేషన్ కేంద్రం సమీపంలో ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటితో సమన్వయం ద్వారా తగిన ప్రాంగణాలను కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పురుషులు, మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై రెండు తెలుగు రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, వసతి కేంద్రాలు, విమానాశ్రయాల్లో భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో జరిగిన 2022 హజ్ యాత్ర సందర్భంగా ఎదురైన సమస్యలను పునఃసమీక్షించి, ఈసారి మరింత సమర్థవంతమైన సమన్వయంతో సేవలు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేసారు. ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్, బెంగళూరు ఏంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు, యాత్రికులు అందరూ వినియోగించుకోవాలని ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.



# బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి.

## -విశ్వ హిందూ పరిషత్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 19:** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల ముసుగులో పశ్చిమ బెంగాల్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులను విశ్వ హిందూ పరిషత్ ఖండించింది. శనివారం స్థానిక కలెక్టర్ ని కలిసి వారి ద్వారా గౌరవ రాష్ట్రపతి గారికి బెంగాల్ లో హిందువులపైన జరుగుతున్న దాడులను అరికట్టే విషయంలో విఫలమైన మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తూ రాష్ట్రపతి పాలన ను విధించి పరిస్థితులను అదుపు చేయాలని విశ్వ హిందూ పరిషత్ దేశంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లకు వినతి పత్రాలు సమర్పించిందని వి.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులు హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్రశ్నించాలని అన్నారు , మెజారిటీ హిందూ దేశంలో హిందువులపై అరాచకాలకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో హిందూ సమాజము చరమ గీతం పాడే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. బెంగాల్ లో దాడులు చేస్తున్న వారందరూ బాంగ్లాదేశ్ నుండి వచ్చిన రోహింగ్యాలే అని , అమాయక ముస్లిం సోదరులను వక్ఫ్ సవరణ పై తప్పు దోవ పట్టిస్తున్నారు.

# చార్లెస్ డార్విన్ సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్రప్రగతి డోన్ ఏప్రిల్ 19:** ఏప్రిల్ 19 న జీవ పరిణామ సిద్దాంత రూపకర్త శ్రీ చార్లెస్ డార్విన్ వర్థంతి సందర్భంగా..డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్ వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఫిబ్రవరి 12, 1809 లో జన్మించారు. ఈయన ఇంగ్లాండుకు చెందిన శాస్త్రవేత్త .ఇతను భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అతని పేరును తలుచుకుంటే చాలు ఎవరికైనా సరే వెంటనే గుర్తుకు వచ్చేది డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం%ఎ%ఆధునిక జీవ శాస్త్రంలో డార్వినిజం చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలని విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. డార్విన్ సిద్ధాంతం ఇప్పటి మైక్రోబయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. విధ్యార్థులు,యువత ఇలాంటి శాస్త్రవేత్తలను అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తూ అనేక పరిశోధనలు చేసి దేశానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, కోరారు.

# డాక్టర్ రవికృష్ణ ను అభినందించిన దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు.



**కందుకూరి రాష్ట్రస్థాయి పురస్కార గ్రహీత డాక్టర్ రవి కృష్ణను అభినందిస్తున్న నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ వి రమణయ్య, సుబ్బారెడ్డి తదితరులు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 19:** కందుకూరి వీరేశలింగం ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం అందుకున్న సందర్భంగా.. ఏప్రిల్ 16వ తేదీ, కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల లక్ష రూపాయల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను శనివారం నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎం.పీ.వి.రమణయ్య, సుబ్బారెడ్డి,వెంకటరావు, మధు కుమార్, అలా మధు, లయన్స్ క్లబ్ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు అభినందనలు.

## -నంద్యాల జిల్లా విద్యార్థికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందనలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 19:** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం తాటిపాడు గ్రామానికి చెందిన వంగాల అజయ్ రెడ్డి ఈడబ్ల్యూఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు దక్కించుకోవడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో చదువుకుంటున్న నంద్యాల జిల్లాకు చెందిన వంగాల అజయ్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం నంద్యాల జిల్లాకే గర్వకారణమని, అ జ య్ ు రెడ్డి భవిష్యత్తులో మరింత గొప్పగా చదువులో రాణించి నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే కర్నూలు చిన్న టేకూరు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఐ ఐ టీ మెడికల్ అకాడమీ జె ఈ ఈ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన వై. రాజు (771), ఏ. నవీన్ (1020) ఎం. అశోక్ నాయక్ (2752), ఎం. హేమంత్ నాయక్ (2859), బి. బానోత్ నాయక్ (2991), బి. నరదీఫ్ (3045) ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా డి సి ఓ డాక్టర్ ఐ. శ్రీదేవి, కళాశాల డైరెక్టర్ జి. ఉమామహేశ్వరప్ప, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# చెల్లని ఎంపీ ని కాదు.. చల్లని ఎంపీ నీ

## -డమ్మీ ఎంపీ నీ కాదు, ప్రజల నుంచి నేరుగా ఎన్నుకోబడ్డ పార్లమెంట్ సభ్యురాలను.

## -మా ఎమ్మెల్యేలు బంగారం.-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 19:** డమ్మీని కాదు ప్రజల నుంచి నేరుగా ఎన్నుకోబడ్డ పార్లమెంట్ సభ్యురాలును, చెల్లని ఎంపీ నీ కాదు చల్లని ఎంపీ నీ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ వాళు ్ళ, వాళ్ల మీడియా తనపై అర్థరాహిత కథనాలు రాయడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించారు. వైసీపీ వాళ్ల పేపర్ సర్కులేషన్ లేనట్లుందని అందుకే అవాస్థవాసలు తనపై ప్రచురించారన్నారని . దేనికి చెల్లని ఎంపీ నీ అని ఆమె నిలధీశారు.

24 గంటలు నా పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా, అవినీతి పరులను ప్రశ్నిస్తే, నిలధీస్తే చెల్లని ఎంపీ నా, నంద్యాల పార్లమెంట్ పరిధిలోనీ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోనీ ప్రజలను తన గురించి అడగండి, మా ఎమ్మెల్యేలు అందరం ప్రజల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాం, మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు, ఉన్నట్లు వైసీపీ సృష్టించాలను కుంటే వారి భ్రమే అవుతోందని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజల కోసం పని చేసేందుకు ఎవరి అనుమతి ఎంపీ అయిన నాకు అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు స్పష్టం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. తిరుపతి వైసీపీ ఎంపీ మా ప్రభుత్వంపై బురద చల్లాలని రోడ్లపై కూర్చుంటున్నారని, అదేదో తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడి ముందు పొర్లు దండాలు పెడితే పుణ్యమైనా వస్తుందని ఆమె అన్నారు. మా పై వైసీపీ చిల్లర రాజకీయం చేయొద్దని, మా వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డా, తప్పులున్నా ప్రశ్నించడని, అవాస్థవాలు ప్రచారం చేస్తే వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్చి వస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు.

# సోలార్ పరిశ్రమలలో పాణ్యం యువతకు అవకాశాలు కల్పించాలి.

## -ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు.




**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 19:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకు ఉధ్యమిస్తామని ఆలిండియా యూత్ లీగ్ నేతలు అన్నారు.శనివారం నాడు పాణ్యం మండల కేంద్రంలో ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) పాణ్యం డివిజన్ కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , పార్టీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొన్నాయనీ , ప్రధానంగా ఈ నియోజకవర్గంలో నిరుద్యోగులు సంఖ్య చాలా ఎక్కువగా ఉందనీ , స్థానిక సోలార్ పరిశ్రమలలో స్థానిక యువతకు అధిక ప్రాధాన్యమిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ వారు కోరారు. అలాగే సోలార్ పరిశ్రమలలో భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి - ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు.ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండలం అభివృద్ధికి నోచుకోలేదని వారన్నారు.అలాగే పాణ్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ , పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేసి , అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి , పక్కా ఇళు ్ల నిర్మించాలన్నారు.ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) పాణ్యం నియోజకవర్గ నియోజకవర్గ నూతన కమిటీ సమావేశం ఎన్నిక. ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) పాణ్యం నియోజకవర్గ అధ్యక్షులుగా చంద్రశేఖర్, కార్యదర్శిగా వనం సుధాకర్, ఉపాధ్యక్షులుగా టి.హనుమంతు, సహాయ కార్యదర్శులుగా రాజశేఖర్, రాజు కమిటీ సభ్యులుగా చంద్ర , గోపాల్ , మనోహర్, పవన్ మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి.

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఏప్రిల్ 19:**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఈ నెల 20 వ తేది జరుగుతుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొనిదెల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తాను తన భర్త డాక్టర్ పి.శివచరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె మనవి చేశారు. శనివారం అనగా 20-04-2025 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఎలిమెంటరీ స్కూల్, పోచమ్మ గుడి దగ్గర కొణిదెల గ్రామంలో వైద్య శిభిరం జరుగుతుందన్నారు.

## భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి.

### -బండి ఆత్మకూరు తహసీల్దారు పద్మావతి.




**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఏప్రిల్ 19:** రైతులు రీ సర్వేలో పాల్గొని తమ భూ సమస్యలకు పరిష్కారం పొందీ సహకరించాలని బండి ఆత్మకూరు తహసీల్దారు పద్మావతి తెలిపారు.మండల పరిధిలోని రామాపురం గ్రామంలో మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్ తో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దారు పద్మావతి మాట్లాడుతూ రైతులు రీసర్వేపై పూర్తి అవగాహనతో ఉండాలని ,అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాలలో రైతులు భవిష్యత్‌లో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నదన్నారు.రైతులు సహకరించాలని,వారి భూములు,పొలాలవివరాలును సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. అంతకుముందు గ్రామంలో తహసీల్దార్ ,మండల సర్వేయర్ ఆధ్వర్యంలో అవగాహ న ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మౌలాలి,విలేజ్ సర్వేయర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో సత్త చాటిన పుట్ట గురు హర్షిత్.

**ఆంధ్ర ప్రగతి గడివేముల ఏప్రిల్ 19:**



ఇటీవల ప్రకటించిన జేఈఈ ఫలితాల్లో గడివేముల మండలం దుర్వేసి గ్రామానికి చెందిన పుట్ట గురు హర్షిత్ అలిండియా 144. ర్యాంక్ ( స్కోరు 99.99) ర్యాంకును సాధించారు. దుర్వేశి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పుట్ట గురు వెంకటరమణ విజయలక్ష్మి దంపతుల కుమారుడు పుట్టగురు హర్షిత్ ,ప్రస్తుతం విజయవాడ లోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపిసి లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారు, ఈ క్రమంలో చదువుపై ఆసక్తి ఏకాగ్రతతో చదివి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 144. (99.99)ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకున్నారు.. జాతీయస్థాయిలో ర్యాంకు సాధించడంతో అక్కడి ప్రజలు మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ం

## మామిడి వారి పెళ్లి వేడుకలకు హాజరైన మంత్రి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 19: నంద్యాల 37 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మామిడి నాగరాజు కుమార్, మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి గార్ల కూతురు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి వెంట మాజీ కౌన్సిలర్ మిద్దె హుసేని , గోపి , అస్మద్దీన్ , మాజీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నందం బాబురావు , అశోక్, షాకీర్, షబ్బీర్, ఆలీ, గోవిందు నాయుడు, వీర సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 19:**




ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని సర్పంచ్ గడ్డం చంటి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో సచివాలయం 2 వద్ద పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని, షాపుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యవద్దన్నారు. పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు ఇళ్లలోని చెత్తను ఆ వాహనంలోనే వెయ్యాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు.అనంతరం నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిపై , చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గంగరపు ఉమామహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, నాగేశ్వరావు, సచివాలయ సిబ్బంది లింగమయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహించే వారిపై కేసు నమోదు.





**ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల ఏప్రిల్ 19:**
శనివారం నాడుమధ్యాహ్నం 03.30 గంటలకు కోవెలకుంట్ల టౌన్ గాంధీనగర్ కు వెళ్ళు దారిలో ఉన్న భార్గవ లాడ్జీ ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశము నందు 06 గురు వ్యక్తులు ఈ రోజు గుజరాత్ టైటాన్స్ వి ఎస్ డిల్లి కాపిటల్స్ మధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ లో బెట్టింగ్ ఆన్లైన్ నందు బెట్టింగ్ ఆడుతూ ఉండగా రాబడిన సమాచారం మేరకు ఆళ్ళగడ్డ డి.యస్.పి శ్రీ కే. ప్రమోద్ నేతృత్వంలో పి. హనుమంత నాయక్, సిఐ కోయలకుంట్ల, పి.మల్లికార్జున రెడ్డి, యస్ఐ కోవెలకుంట్ల మరియు వారి సిబ్బంది మధ్యాహ్నం 03.30 గంటలకు రైడ్ చేసి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 06 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ. 4,10,000/- (అక్షరాల నాలుగు లక్షల పది వేల రూపాయలు) మరియు 07 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనము చేసుకోవడమైనది.

**క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ పట్టుబడిన వారి వివరాలు**

1. వడ్డే రఫీ, వయస్సు 32 సం.లు, తండ్రి పేరు :- మంజుల దస్తగిరి ఆర్/ఓ వడ్డే వీధి, కోవెలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా (ఆర్గనైజర్ ).
2. ఓబులపు రాజా రెడ్డి, వయస్సు :- 27 సం.లు, తండ్రి పేరు :- శ్రీనివాస రెడ్డి, రంగరాజు పేట, కోవెలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా
3. మాలే సురేష్ బాబు, వయస్సు 26 సం. తండ్రి పేరు మాలే ప్రసాద్, ఆర్/ఓ ఎల్ ఎం కాంపౌండ్, కోవెలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా
4. సురసుర వినోద్ కుమార్, వయస్సు 32 సం.లు, తండ్రి పేరు నారాయణ, ఆర్/ఓ రంగరాజు పేట, కోవేలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా
5. జట్టంగి సునీల్ రాజు, వయస్సు 33 సం.లు, తండ్రి పేరు బాల సుంకన్న ఆర్/ఓ ఇందిరానగర్, కోవేలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా.
6. చాకలి మద్దిలేటి, వయస్సు 34 సం.లు, తండ్రి పేరు వెంకటేశ్వర్లు, ఆర్/ఓ సంతమార్కెట్, కోవేలకుంట్ల టౌన్, నంద్యాల జిల్లా

పై అందరి పైన క్రొత్తగా వచ్చిన బి.ఎన్.ఎస్ చట్టము ప్రకారము, గేమింగ్ యాక్ట్ తో పాటు ఆర్గనైజ్డ్ గేమ్ క్రింద కేసు నమోదు చేయడము జరిగింది. నిందితులు యాప్ ద్వారా నగదు ట్రాన్స్ఫర్ చేసినట్లు గా దర్యాప్తులో తేలింది. వీరి బ్యాంక్ అకౌంట్ లు అదే విధముగా ఎవరెవరి బ్యాంక్ అకౌంట్ లకు ట్రాన్స్ఫర్ చేసినారో వారి అకౌంట్ సీజర్ కొరకు లెటర్లు బ్యాంక్ వారికీ పంపడం జరుగుతుంది. ఇందులో పాల్గొన్న సి.ఐ., యస్.ఐ., కోవేలకుంట్ల సిబంది కి జిల్లా యస్పి అధిరాజ్ సింగ్ రాణా అభినందించడం జరిగింది.

## గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టాలి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 19:**
నూటా యాభై ఏళ్ళ చరిత్ర కలిగిన కేసీ కెనాల్ ఆయకట్టు పరిరక్షణ కొరకు తక్షణమే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి అనుబంధ సంస్థ గుండ్రేవుల సాధన, కేసీ కెనాల్ పరిరక్షణ సమితి ఆళ్ళగడ్డ నియోజకవర్గ కన్వీనర్ జాఫర్ రెడ్డి ఆద్వర్యంలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ శనివారం ఆళ్ళగడ్డ మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు మాట్లాడుతూ.. డచ్ కంపెనీ వారు జల రవాణా కోసం ఏర్పాటు చేసుకున్న కే సి కెనాల్ (కర్నూలు కడప కాలువ) తదనంతరం బ్రిటిష్ ఇండియాలో సాగునీటి ప్రాజెక్టుగా మారిన విషయం తెలియచెస్తూ.. కేసి కెనాల్ కు తుంగభద్ర నదిపై సుంకేసుల వద్ద ఉన్న 1.2 టిఎంసీ ల సామర్థ్యంతో ఉన్న బ్యారేజ్ నుండి నీటి విడుదల జరుగుతోందన్నారు. కర్నూలు కడప జిల్లాలో సుమారుగా రెండు లక్షల 75 వేల ఎకరాల ఆయకట్టుకు ఖరీఫ్ , రబీ సీజన్లలో సాగునీరు, లక్షలాది మందికి సాగునీరు అందిస్తున్న కేసీ కెనాల్ కు 39.9 టి ఎం సీ ల నీటి కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ప్రకృతిలో వచ్చిన మార్పుల వల్ల వర్ష దినాలు తగ్గడం, కుండపోతగ వర్షాలు పడుతుండటం వలన అధిక సామర్థ్యంతో రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. రిజర్వాయర్ల సామర్థ్యం తగినంతగా లేకపోవడం వల్ల గత 15 సంవత్సరాలుగా సాగునీటి సలహా మండలి సమావేశాల్లో కేసీ కెనాల్ కు ఏ రోజు నుండి నీరు విడుదల చేస్తారో తెలుపుతున్నారు గానీ.. ఏ రోజు వరకు నీరు విడుదల చేస్తారో చెప్పడం లేదనీ, తుంగభద్ర నదిలో నీరు ఉన్నంతవరకు కేసీ కెనాల్ ఆయకట్టుకు నీరిస్తామని సాగునీటి సలహా మండలి సమావేశాలలో తీర్మానాలు చేయడం కేసి కెనాల్ ప్రాజెక్టు దుస్థితిని తెలియజేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి రైతులు ఏ పంటలు వేసుకోవాలో, ఎంతవరకు నీళ్లు వస్తాయో, తమ పంటలు పండుతాయో లేదో అన్న మనోవేదన రైతులకు గురిచేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో కేసీ కెనాల్ ఆయకట్టుకు భరోసా కల్పించడానికి 20 టి ఎం సీ ల సామర్థ్యంతో గుండ్రేవుల వద్ద రిజర్వాయర్ నిర్మించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అలుపెరుగని పోరాటం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సమగ్ర ప్రాజెక్టు నివేదికకు అనుమతులు సాధించిన విషయాన్ని బొజ్జా గుర్తు చేసారు. రాష్ట్ర విభజన అనంతరం 2018 లో కర్నూలు నుండి గుండ్రేవుల వరకు 2 రోజుల పాదయాత్రను నిర్వహించి ఈ రిజర్వాయర్ నిర్మాణానికి పాలకులపై ఒత్తిడి తేవడం.. తదనంతరం ప్రభుత్వం 2019లో ఈ ప్రాజెక్టుకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చి శంకుస్థాపన కూడా చేసిందనీ.. కానీ ఈ ప్రాజెక్టు పురోగతిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం 80 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపడే కృష్ణా జలాలను సముద్రం పాలు చేసాం. ఇదే సందర్భంలో 80 వేల ఎకరాల కేసీ కెనాల్ ఆయకట్టు పంటలు చివరి దశలో ఎండిపోయే పరిస్థితి వస్తే రైతులు అధికారుల, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ, తమ పంటలను కాపాడండి అంటూ దీనంగా వేడుకున్న పరిస్థితిని చూశాం.. కృష్ణా జలాల సంరక్షణ, సద్వినియోగం అత్యంత కీలకం అనే విషయాన్ని ఈ పరిస్థితి తెలియజేస్తోందన్నారు.ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపబడిన కేసీ కెనాల్ పరిరక్షించకోవడం మనందరి బాధ్యతనీ.. ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక, అభివృద్ధికి కీలకమైన కేసీ కెనాల్ పరిరక్షణకు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో ప్రభుత్వం చేపట్టాల్సిన అవసరం ఉందనీ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణ ఆవశ్యకతను గుర్తించి తక్షణమే కార్యాచరణ చేపట్టి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు.ధర్నా అనంతరం ఆళ్ళగడ్డ మండల డిప్యూటీ తహశీల్దారు బ్రహ్మయ్య గారికి వినతి పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు మాట్లాడుతూ రైతులు ఇచ్చిన వినతిపత్రాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెల్తామని తెలిపారు.




ఈ ధర్నా కార్యక్రమంలో గుండ్రేవుల సాధన సమితి నాయకులు రంగేశ్వరరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పెద్ద లక్ష్మిరెడ్డి, బారెడ్డి నారాయణరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, సిద్ది సత్యం, వీరగంధం పూర్ణయ్య, బాలసుబ్బారెడ్డి, చిన్న వలి, జి.వెంకటసుబ్బారెడ్డి మరియు ఆళ్ళగడ్డ నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఎపిలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



అమరావతి,ఏప్రిల్19**ఆంధ్ర ప్రగతి:** ఏపీలో ఎండలు఼ తారెత్తిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అమాంతం పెరగడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వాతావరణశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం శనివారం అత్యధికంగా తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు, వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా కాకానిలో 41.6 శాతండిగ్రీలు, అన్నమయ్య జిల్లా కంబాలకుంటలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరిలో 41.4 డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 శాతండిగ్రీలు, నంద్యాల జిల్లా పాములపాడులో 41.2 శాతం డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## నంద్యాల జిల్లా ఫారెస్ట్ శాఖలో ప్రకంపనలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 19:**
నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్( అటవీ) శాఖలో ఒక వివాదాస్పద అధికారిపై రాష్ట్ర స్థాయిలో ఒక కేసుకు సంబంధించి ప్రకంపనలు సృష్టిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు మండలంలోని వనిపెంట చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు 2021 సంవత్సరం జనవరి 29న దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగానే రికార్డుల్లో నమోదైన ప్రకారం 49. 699 టన్నుల ఎర్రచందనం మాయమైనట్లు గుర్తించారు. దీనిపై ఇటీవల అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కొంతమంది అధికారులపై అభియోగాలు నమోదుకు ఆదేశించారు. అప్పట్లో అక్కడ పనిచేసిన ఒక అధికారి ప్రస్తుతం నంద్యాల అటవీ శాఖ పరిధిలో ఓ డివిజన్లో పనిచేస్తున్నట్టు తెలుస్తుంది. సదరు అధికారిపై కేసు నమోదు అయిందని వార్త వెలుగులోనికి రావడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సదరు అధికారిపై పలు అవినీతి ఆరోపణలు వెలువెత్తుతున్నట్లు తెలుస్తుంది. తన వద్ద పనిచేసే క్రింది స్థాయి మహిళా ఉద్యోగులపై వివక్షత చూపించడమే కాక పలు రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో ఒకసారి ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించిన సందర్భంలో లంచం వ్యవహారంలో క్రింది స్థాయి సిబ్బంది నీ బలి పశువు చేసినట్లు సమాచారం. అక్కడ ఏం చేసినా చెల్లుబాటు అయిందని ఇక్కడ కూడా అది చేస్తే చెల్లుబాటు అవుతుంది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నంద్యాల డివిజన్లో కూడా అక్రమాలకు పాల్పడడంతో పాటు అక్రమ వసూళ్లకు తెర లేపారు అనేది విస్తృతంగా ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. మహానందిలో గత కొన్ని నెలల క్రితం కొందరి నిందితులను అరెస్టు చేసే క్రమంలో ఆ అధికారి వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. అటవీ శాఖ సిబ్బందితోపాటు, తనపై దాడి జరిగిన

INDIAN FOREST SERVICE

# శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్..!

**-సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.**
**-హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.**
**-ప్రజలందరూ ఐక్యమత్యంగా జీవించాలి.**
**-సీఐ శ్రీనివాసులు రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 19:**
శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని నంద్యాల రూరల్ సిఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గోపవరం గ్రామంలో మహానంది ఎస్ ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పలు అనుమానితుల ఇళ్లల్లో, షాపులలో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సైబర్ నేరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని తెలిపారు. బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎటిఎం ఫిన్ నంబర్, సివివి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు అడితే చెప్పరాదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని, దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ ఐక్యమత్యంతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలనీ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తెచ్చి, సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, గోస్పాడు ఎస్సై వెంకటప్రసాద్, మహానంది పోలీస్ సిబ్బంది శేషు, రజాక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి.

**-డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు. -డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్.**
**డోన్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ, -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**




ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 19: ఈ – వ్యర్థాల యొక్క వాడుకపై,ం- సైకిలింగ్ చేయడముపై ప్రజలకు అవగాహణ కల్పిస్తూ వ్యర్థాలను డోన్ మున్సిపల్ సిబ్బందికి అందించవలసిందిగా ప్రజలకు అవగాహణ కల్పించి పాతబస్టాండ్ లో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ యొక్క ప్రతిజ్ఞ చేశారు.
డోన్ పురపాలక సంఘం పరిధిలో ప్రతినెల మూడో శనివారం వారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెలకు ఈ వ్యర్థముల సేకరణ-నిర్వహణ గురించి పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశము గురించి ముఖ్య అతిథి డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు మరియు పురపాలక సంఘ వైస్ చైర్మన్ శ్రీ కోట్రికే హరికృష్ణ,
సామాజిక కార్యక్రర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహణ కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థములు పట్టణంలో ఎక్కడంటే అక్కడ పార వేయకుండా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అప్పగించాల్సిందిగా తెలియజేయడమైనది. అలాగే పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసులో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించుట కోసం 3ఆర్ సెంటర్ మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ సెంటర్ ప్రారంభించారు. అలాగే మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వారంలో ప్రతి శనివారం రోజు మధ్యాహ్నం ఆటో ద్వారా ప్రజలు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల రిపేరు షాపులనుండి స్వచ్ఛందంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ ప్రత్యేకంగా నిర్వహించెదరని తెలియపరచడం అయినది కాబట్టి పట్టణ ప్రజలు ఈ విషయం గమనించి ఎలక్ట్రికల్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందించవలసిందిగా తెలపడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ, సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి, సచివాలయ సిబ్బంది మరియు స్వయం సహాయక బృందాల మహిళలు పాల్గొనడం అయినది.

# నీట్ యూజీ పరీక్ష నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్రప్రగతి నంద్యాల, ఏప్రిల్ 19:**
మే 4వ తేదిన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టేక్కె జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలల గదులను పరిశీలించారు. డీఈవో జనార్దన్ రెడ్డి, నీట్ అబ్జర్వర్ సత్యనారాయణ, ఆర్డీవో విశ్వనాథ్ తదితరులు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని గదులను పరిశీలిస్తూ మే నాలుగో తేదీన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) యూజీ పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. జిల్లాలో దాదాపు 1,170 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి కళాశాల లో డెస్క్ లు శుభ్రంగా ఉండడంతో పాటు ఒక్కో విద్యార్థికి ఒక్కో డెస్క్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ తో పాటు, ఫ్యాన్లు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కూల్ వాటర్ ను తప్పనిసరిగా ఉంచాలన్నారు. బాలికలకు, బాలురులకు వేరువేరుగా టాయిలెట్లు ఉండాలని కలెక్టర్ సూచించారు. వికలాంగ అభ్యర్థులకు అనువైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో గోడ గడియారాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు త్వరగా హాజరయ్యే విద్యార్థులకు బిస్కెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

## విజయసాయి చరిత్ర బయటపెడతా

## రాజ్‌కసిరెడ్డి ఆడియో విడుదల



**అమరావతి,ఏప్రిల్19ఆంధ్ర ప్రగతి:** : మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు. మద్యం స్కామ్‌లో సిట్ రెండుసార్లు నోటీ-సులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియాను పిలిపించి.. ఆయన చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి.. ఎట్టకేలకు స్పందించాడు. అయితే, ప్రత్యక్షంగా కాకుండా.. ఓ ఆడియో సందేశం పంపి సంచలనానికి తెరలేపాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ- ఇచ్చాడు. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన కామెంట్స్ చేశాడు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు.
----

# ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించండి.

**-స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి కొత్తపల్లి/ నంద్యాల, ఏప్రిల్ 19:**
స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జనవరి నుండి న్యూ ఇయర్ క్లీన్ చార్ట్ తో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రారంభించమన్నారు. ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఫిబ్రవరి మాసంలో సోర్స్ – రిసోర్స్ థీమ్ లో భాగంగా చెత్త నుండి సంపదను సృష్టించే కార్యక్రమం చేపట్టామన్నారు, మార్చి మాసంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ – ప్రమోట్ రీ యూజబుల్ కాన్సెప్ట్ తో స్వచ్ఛ్ ఆంధ్ర



కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ మాసంలో ఇ చెక్ ద్వారా ఈ వేస్ట్ ను ఏ విధంగా తొలగించాలని ప్రధాన ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన పనికిరాని టీవీలు, సెల్ఫోన్ చార్జర్లు, స్పీకర్లు, మౌస్ లు, ప్రింటర్లు, స్కానర్లు, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోనేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. ఆర్ఆర్ఆర్ సెంటర్లను ప్రతి మున్సిపల్ కేంద్రంలోనూ ఏర్పాటు చేయడంతో పాటు పదివేల జనాభా దాటిన గ్రామ పంచాయతీలో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పదివేల జనాభా దాటిన 11 గ్రామపంచాయతీలు ఉన్నాయని వీటన్నిటిలో కూడా ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా మొత్తం మీద మొత్తం 17 ఆర్ ఆర్ ఆర్ సెంటర్లు ప్రారంభమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇంట్లో చెత్తను మురికి కాలువలో, రోడ్లమీద వేసే విధానానికి స్వస్తి పలికి రోడ్లు, కార్యాలయాలు, వైద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థలన్నీ మనవిగా భావించి పరిశుభ్రంగా ఉంచుకునేందుకు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వ్యర్థాల వలన దోమల వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చికిత్సలకు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్న ఆలోచనలు అందరిలో రావాలన్నారు. నేను, నేను వున్న పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు ఓరియంటేషన్ ఇవ్వాలన్నారు. టాయిలెట్లకు ముందు తర్వాత ఫ్లెష్ చేయడం, భోజనానికి ముందు విద్యార్థులచే పరిశుభ్రంగా చేతులు శుభ్రం చేసుకోవాలన్న పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు.

# తెలంగానలో రెండ్రోజులు వర్షాలు

## ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్



హైదరాబాద్,ఏప్రిల్19**ఆంధ్ర ప్రగతి:** తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# టిటిడిలో అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ

### టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి



తిరుమల,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:
టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ కోరతామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి గోశాలలో ఆలిండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గో సంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంతమంది ఫోన్‌లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నానని, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు. గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత పది నెలల్లో ఏమి జరగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు- కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై తమకు తెలిసింది కొంతేనని, ఇంకా చాలా ఉందన్నారు. టిటిడి గోశాల గోవులను ఒంగోలులో అమ్ముకున్నట్లు- తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ హరినాథ్‌రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు- తెలుస్తోందన్నారు. అంతకుముందు గోవులకు అందుతున్న దాణా, తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం వంటి వాటి గురించి గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్ పాల్గన్నారు.

---------

## మార్టూరులో భారీగా జిలిటెన్ స్టిక్స్ స్వాధీనం

బాపట్ల,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: బాపట్ల జిల్లా మార్టూరు హైవేలో భారీగా పేలుడు పదార్థాల నిల్వలను పోలీసులు గుర్తించారు. స్థానిక మండల స్థాయి వైకాపా నేతకు చెందిన పరిశ్రమ గిడ్డంగిలో వాటిని నిల్వ చేసినట్లు గుర్తించిన నిఘావిభాగం అధికారులు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు టన్నుల కొద్దీ జిలెటెన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా నేతకు గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉండడంతో గ్రానైట్ వ్యాపారం ముసుగులో వీటిని అక్రమ రవాణా చేస్తున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. పేలుడు పదార్థాల నిల్వకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే రహస్యంగా విచరాన చేస్తున్నట్లు సమాచారం.

# సమతుల ఆహారం..వ్యాయామం

### ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష -వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా

హైదరాబాద్, ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం




ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన




వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

### కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం -మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్

అహ్మదాబాద్,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్లు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

### రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**కర్నూలు,ఏప్రిల్ 19ఆంధ్ర ప్రగతి:**
అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్సిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం అని రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.
శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్సిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డు లను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కలిసి ప్రారంభించారు..
ఈ సందర్భంగా కాన్సర్ ఇన్సిట్యూట్ లోని అన్ని వార్డులను పరిశీలించి, దాదాపు రెండు గంటల సమయం పైగా రోగులతో ముచ్చటిస్తూ గడిపారు.. కేన్సర్ నివారణ విభాగము , అత్యవసర విభాగం, మెడికల్ ఆంకాలజీ వార్డ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రోగులు తిప్పమ్మ, రాజేశ్వరి, సుప్రియ, చిన్నప్ప, రాజు లతో మాట్లాడుతూ వైద్యం విధంగా అందుతోంది, డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సూపర్ స్పెషాలిటీ లోని కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జరీ వార్డు ను పరిశీలిస్తూ బై పాస్ సర్జరీ చేయించుకున్న వారితో మాట్లాడుతూ వారి ఫీడ్ బ్యాక్ ను మంత్రి తీసుకున్నారు..రోగులు స్పందిస్తూ, డాక్టర్లు వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని, సమస్యలు లేవని చెప్పడంతో మంత్రి సంతోషించారు..
అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లేని విధంగా కేన్సర్ ఇన్సిట్యూట్ లో 28 కోట్ల రూపాయల విలువ గల అత్యాధునిక లీనియర్ ఆక్సిలరేటర్ ను, దాదాపుగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే అనేక రోగ నిర్ధారణ పరికరాలను కూడా ప్రారంభించామన్నారు..తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు.... ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు... సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో ఊహకు అందని




సర్జరీలను వైద్యులు చేశారన్నారు.. 14 సంవత్సరాల అమ్మాయికి అత్యాధునిక బ్రెయిన్ సర్జరీ చేశారన్నారు.. ఈ విధంగా అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి రోగులను పరామర్శిస్తున్న సమయంలో వారు వైద్యులు అందిస్తున్న సేవలుపట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని మంత్రి వైద్యులను వైద్య సిబ్బందిని అభినందించారు.. ఇదే విధంగా రోగులకు అందించే వైద్య సేవలను కొనసాగించాలని మంత్రి సూచించారు.. రాష్ట్రంలోనే గర్వించదగ్గ వైద్య సంస్థగా, వైద్య కళాశాలగా కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు..సంవత్సరం కిందట సమీక్ష నిర్వహించినప్పుడు వైద్య రంగంలో అనేక కొరతలు కనిపించాయన్నారు.. ప్రధానంగా డాక్టర్ల కొరత ఉండేదని, 40 శాతం డాక్టర్ల కొరత ఉంటే ఇటీవలే రీడిప్లాయిమెంట్ చేయడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఆదోని, ఇతరత్రా ప్రాంతాల నుండి డాక్టర్లను, బోధన సిబ్బందిని కర్నూలుకి తీసుకొని వస్తే కేవలం 6 నుండి 7 శాతం మాత్రమే టీచింగ్ స్టాఫ్ కొరత ఉందన్నారు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ లు, కింది స్థాయిలో ఇంకా కొరత ఉందని వాటిని రిక్రూట్మెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత ప్రభుత్వం రిక్రూట్మెంట్ జీరో వేకెన్సీ పాలసీ అని చెప్పారు కానీ సిబ్బంది నియామకంలో చాలా కొరత ఉందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రం నుండి 60 శాతంతో రాష్ట్రం నుండి 40 శాతంతో 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ ఇన్సిట్యూట్ మంజూరు అయిందన్నారు... ఐతే కేంద్రం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పనులు మొదలు పెట్టకుండా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.. రాయలసీమలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని, క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతూ పోతున్నాయన్నారు.. 2022 సంవత్సరంలో 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తే అందులో 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు..అయినా కూడా గత ప్రభుత్వం కేన్సర్ ఇన్సిట్యూట్ పై శ్రద్ధ పెట్టలేదన్నారు.అధునాతమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, వారికి ఇన్ఫ్రా స్ట్రక్చర్, ఎక్విప్మెంట్, సర్జికల్ ఫెసిలిటీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు..కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే క్యాన్సర్ ఇన్సిట్యూట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి




సమీక్షలు నిర్వహించుకుని 3 నెలల పాటు ఏమి కొరతలు ఉన్నాయని విషయాలను గుర్తించేందుకుగాను ఒక ఏడిఎమ్ఈ ని నియమించడం జరిగిందన్నారు.. 45 కోట్ల రూపాయలు విలువైన అధునాతమైన పరికరాలకు 3 నెలల్లో సమకూర్చామన్నారు.. అదే విధంగా మౌలిక సదుపాయాలను కూడా కల్పించామన్నారు.. కొంతమంది ప్రత్యేక బోధన సిబ్బంది రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.. మార్చి 30 వ తేది నాటికి క్యాన్సర్ ఇన్సిట్యూట్ మౌలిక సదుపాయాలు పూర్తి చేసుకుని, టెక్నీషియన్లు డాక్టర్లు స్పెషలిస్టులు సూపర్ స్పెషలిస్టులు కూడా అందుబాటులోకి రావాలని లక్ష్యాన్ని పెట్టడం జరిగిందని, కానీ మార్చి 4 వ తేదీకే నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి ట్రైల్ బేస్ మీద అనేక రకాలైన సర్జరీలు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు.. ఈ విధంగా సేవాభావం అంకితభావం ఉన్న డాక్టర్లు ఉన్నప్పుడు వారిని మోటివేట్ చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయాలను గత ప్రభుత్వం మరిచినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమీక్షలు నిర్వహించి వైద్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం నుండి వైద్య రంగానికి సంబంధించి సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు.. ప్రత్యేకించి వైద్య రంగానికి 15 వ కమిషన్ కింద నిధులు వస్తున్నాయన్నారు.. ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద కూడా పెద్ద ఎత్తున నిధులు లభిస్తున్నాయన్నారు. కింది స్థాయి పీహెచ్సీ నుండి కూడా వైద్య సేవలు పటిష్టంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. క్యాన్సర్ ఇన్సిట్యూట్ లో కేవలం ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన రోగులే కాకుండా కర్ణాటక, తెలంగాణ నుండి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.ప్రైవేట్ ఆస్పత్రులలో 20 నుండి 25 లక్షల వరకు అందించే వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని విషయాన్ని అదేవిధంగా రోగులను వైద్యులు కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని విషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని మంత్రి సూచించారు.
కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీఎంఎస్ఐడి సి చైర్మన్ శ్రీనివాసరావు , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అకడమిక్ డి ఎం ఈ డా.రఘునందన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, కేన్సర్ ఇన్సిట్యూట్ వైద్యులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# లఖ్‌నవూ థ్రిల్లింగ్ విక్టరీ..

## రాజస్తాన్‌కు వరుసగా నాలుగో ఓటమి


ఆవేశ్ ఖాన్ 3/35

రాజస్తాన్ రాయల్స్ మరోసారి చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేకపోయింది. థ్రిల్లింగ్ మ్యాచ్‌లో తడబడింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ విజయాన్ని నమోదు చేసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. రాజస్తాన్ రాయల్స్ మరోసారి చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేకపోయింది. థ్రిల్లింగ్ మ్యాచ్‌లో తడబడింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ విజయాన్ని నమోదు చేసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. లఖ్‌నవూ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ విభాగాల్లో రాణించి విజయం సాధించింది. చివరి ఓవర్లో బౌలర్ ఆవేష్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్తాన్‌ను కట్టడి చేశాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లఖ్‌నవూకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మంచి ఫామ్‌లో ఉన్న ఓపెనర్ మిచెల్ మార్ష్ (4) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్, రిషభ్ పంత్ కూడా త్వరగానే పెవిలియన్ చేరారు. అయితే ఓపెనర్ మార్‌క్రమ్ (66), ఆయుష్ బదోనీ (50) హాఫ్ సెంచరీలతో ఆదుకోవడంతో పాటు చివర్లో అబ్దుల్ సమద్ (30) మెరుపు వేగంతో బ్యాటింగ్ చేయడంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో హసరంగా రెండు వికెట్లు తీశాడు. ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

181 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు అద్భుత ఆరంభం దక్కింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (74)తో పాటు 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ (34) చక్కగా రాణించి తొలి వికెట్‌కు 85 పరుగులు జోడించారు. వైభవ్, నితీష్ రాణా వెంట వెంటనే అవుట్ అయ్యారు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్ (39) చక్కగా రాణించాడు. అయితే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాల్సిన దశలో రాజస్తాన్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. కేవలం ఆరు పరుగులు మాత్రమే చేసి రెండు పరుగుల తేడాతో ఓడిపోయారు. లఖ్‌నవూ బౌలర్ ఆవేశ్ ఖాన్ మూడు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు.


యశస్వి జైస్వాల్ (74)

### 2028 ఒలింపిక్స్‌లో ఒకే జట్టుగా

# ఇంగ్లండ్, స్కాట్లాండ్

లాస్ ఏంజెలిస్‌లో జరిగే 2028 ఒలింపిక్స్‌లో ఇంగ్లండ్, స్కాట్లాండ్ ఒకే జట్టుగా బరిలోకి దిగనున్నాయి. ఈ మేరకు స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు సీఈఓ ట్రూడీ లిండ్‌బ్లెడ్ ప్రకటించారు. బ్రిటన్‌కు చెందిన అథ్లెట్లు మొత్తం బ్రిటీష్ జట్టుగానే బరిలోకి దిగనున్నారు.

ఈ సందర్భంగా ట్రూడీ లిండ్‌బ్లెడ్ మాట్లాడుతూ... "మాకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో మంచి అనుబంధం ఉంది. గ్రేట్ బ్రిటన్‌గా బరిలోకి దిగేందుకు ఇప్పటికే చర్చలు జరిపాం. పురుషులు, మహిళల విభాగంలో ఆరేసి జట్లు తలపడనున్న ఈ విభాగంలో గ్రేట్ బ్రిటన్‌గా బరిలోకి దిగుతాం. జట్టు కూర్పు ఎలా అనే దానిపై మునుముందు నిర్ణయం తీసుకుంటాం. బ్రిటీష్ ఒలింపిక్ అసోసియేషన్ కోసం మేమంతా కలిసి ఆడేందుకు సిద్ధం" అని అన్నారు.

ఇక, దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. 1900 ఒలింపిక్స్ లో చివరిసారిగా క్రికెట్ ఆడటం జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లోనే క్రికెట్ ఆట కనిపించనుంది. ఇప్పటికే క్రికెట్‌కు సంబంధించిన కార్యాచరణ గురించి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఖరారు చేసినట్లు తెలుస్తోంది.




పురుషులు, మహిళల విభాగంలో ఆరేసి జట్లు ఆడతాయి. ఒక్కో టీమ్ నుంచి 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంటుంది. టీ20 ఫార్మాట్‌లో పోటీలు ఉంటాయి. కాగా, లాస్ ఏంజెలిస్ వేదికగా 2028 జూన్ 14 నుంచి జులై 30 వరకు ఒలింపిక్స్ జరుగుతాయి.





## ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు!

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్, ప్రముఖ రాజకీయ నాయకుడు అజారుద్దీన్ పేరును తొలగించాలని అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన ఈ రోజు విచారణ చేపట్టారు. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరును పెట్టుకోవాలని నిర్ణయించుకొని, ఆ పేరు పెట్టారని, కానీ ఆ నిర్ణయం చెల్లదని అన్నారు. ఈ నిర్ణయంలో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరును తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టిక్కెట్లపై కూడా ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండవద్దని తేల్చి చెప్పారు.

## ఐపీఎల్ లో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశి

### 14 ఏళ్ల సూర్యవంశికి జట్టులో స్థానం కల్పించిన రాజస్థాన్



ఐపీఎల్ లో డబుల్ హెడర్ లో భాగంగా, రెండో మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడుతున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కు జైపూర్ లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియం వేదిక. కాగా, ఈ మ్యాచ్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు వైభవ్ సూర్యవంశి చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ ఆడుతున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు పుటల్లో చోటు దక్కించుకున్నాడు. వైభవ్ సూర్యవంశి వయసు 14 సంవత్సరాల 23 రోజులు మాత్రమే. ఈ టీనేజ్ కుర్రాడికి రాజస్థాన్ రాయల్స్ ఇంపాక్ట్ సబ్ స్టిట్యూట్స్ లో స్థానం లభించింది. వైభవ్ సూర్యవంశి బీహార్ కు చెందిన యువ క్రికెటర్. గత కొంతకాలంగా జూనియర్ క్రికెట్లో పరుగుల మోత మోగిస్తున్నాడు. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్ లో సూర్యవంశి 58 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఆ తర్వాత ఆసియా కప్ అండర్-19 పోటీల్లోనూ 44 సగటుతో 176 పరుగులు చేశాడు. ఇక నేటి ఐపీఎల్ మ్యాచ్ లో రెగ్యులర్ కెప్టెన్ సంజు శాంసన్ గైర్హాజరీలో రియాన్ పరాగ్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఆకాశ్ దీప్ బదులు ప్రిన్స్ యాదవ్ తుదిజట్టులోకి వచ్చాడు.

# జీటీ బంపర్ విక్టరీ..

**బట్లర్ 97 నాటౌట్..**

**ఆఖర్లో తెవాటియా మెరుపులు**

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపు**

**భారీ లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్ (97) అజేయ ఇన్నింగ్స్**

**మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్: 203/8 (20 ఓవర్లు)**

**గుజరాత్ బౌలర్ ప్రసిధ్ కృష్ణకు 4 వికెట్లు.**

గుజరాత్ టైటాన్స్ చరిత్రలో ఇదే హయ్యస్ట్ ఛేజింగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో భాగంగా శనివారం జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (%+ు%) అద్భుత విజయాన్ని అందుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) తో జరిగిన 35వ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన జోస్ బట్లర్ (54 బంతుల్లో 97 నాటౌట్‌బీ 11 ఫోర్లు, 4 సిక్సలు) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ నిర్దేశించిన 204 పరుగుల భారీ లక్ష్యాన్ని గుజరాత్ మరో 4 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఆఖరి ఓవర్లో గుజరాత్ విజయానికి 6 బంతుల్లో 10 పరుగులు అవసరం కాగా... మిచెల్ స్టార్క్ విసిరిన ఆ ఓవర్లో తెవాటియా వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి గుజరాత్ కు చిరస్మరణీయ గెలుపును అందించాడు. గత మ్యాచ్ లో ఇలాంటి పరిస్థితుల్లోనే బౌలింగ్ చేసిన స్టార్క్ సూపర్ ఓవర్ లో జట్టు విజయానికి కారకుడయ్యాడు. అయితే ఇవాళ ఆ మ్యాజిక్ ను రిపీట్ చేయలేకపోయాడు. తెవాటియా అతడికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. గుజరాత్ టైటాన్స్ జట్టు ఐపీఎల్ లో 200 పైచిలుకు లక్ష్యాన్ని ఛేదించడం ఇదే మొదటిసారి. గతంలో ఆ జట్టు సక్సెస్ ఫుల్ లక్ష్యఛేదన 198 పరుగులు.

### బట్లర్ నిలబెట్టాడు



204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (7) త్వరగా రనౌట్ అయ్యాడు. అయితే, మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (21 బంతుల్లో 36బీ 5 ఫోర్లు, 1 సిక్స్) కొన్ని మెరుపు షాట్లతో స్కోరు బోర్డును నడిపించాడు. సుదర్శన్ ఔటయ్యాక, క్రీజులోకి వచ్చిన జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఒంటరి పోరాటం చేశాడు. అతనికి షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (34 బంతుల్లో 43బీ 1 ఫోర్, 3 సిక్సలు) నుంచి అద్భుతమైన సహకారం లభించింది. వీరిద్దరూ మూడో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు.

రూథర్‌ఫోర్డ్ ఔటైన తర్వాత, రాహుల్ తెవాటియా (3 బంతుల్లో 11లిబీ 1 ఫోర్, 1 సిక్స్) తనదైన శైలిలో మ్యాచ్‌ను ముగించాడు. గుజరాత్ జట్టు 19.2 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 204 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

### ఢిల్లీ భారీ స్కోరు... ప్రసిద్ధ్ కృష్ణ మాయ

అంతకుముందు, టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో కెప్టెన్ అక్షర్ పటేల్ (32 బంతుల్లో 39బీ 1 ఫోర్, 2 సిక్సలు), చివర్లో మెరుపులు మెరిపించిన అశుతోష్ శర్మ (19 బంతుల్లో 37బీ 2 ఫోర్లు, 3 సిక్సలు) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరితో పాటు ట్రిస్టన్ స్టబ్స్ (31), కరుణ్ నాయర్ (31), కేఎల్ రాహుల్ (28) కూడా రాణించడంతో ఢిల్లీ భారీ స్కోరు చేయగలిగింది.

గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ఢిల్లీ జోరుకు కొంత కళ్లెం వేశాడు. మహమ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, ఇషాంత్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.


జోస్ బట్లర్ (97)



# శ్రీవారిని దర్శించుకున్న సమంత

స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.



# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు- చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.

## డ్రగ్స్ కేసు... ప్రముఖ నటుడు

# షైన్ టామ్ చాకో అరెస్ట్



మలయాళ ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకోని కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర కింద అతడిపై కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాలు, మానసిక ప్రభావాలను కలిగించే పదార్థాలు (%చీణూూ%) చట్టంలోని 27, 29 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో తదుపరి చట్టపరమైన చర్యలతో పాటు త్వరలో ఆయనకు వైద్య పరీక్ష నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.కేరళలోని ఎర్నాకుళం నార్త్ పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద నటుడి అరెస్టును అధికారికంగా నమోదు చేశారు. అయితే, చాకోపై మోపిన అభియోగాలు బెయిలబుల్ అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొచ్చి నగర పోలీసులు సమన్లు జారీ చేసిన తర్వాత చాకో శనివారం ఉదయం డ్రగ్స్ రైడ్ విషయంలో విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ వారం ప్రారంభంలో జిల్లా యాంటీ-నార్కోటిక్ స్పెషల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (డాన్సాఫ్) నిర్వహించిన నార్కోటిక్స్ రైడ్ సందర్భంగా హెూటల్ నుంచి పారిపోయాడని ఆరోపిస్తూ నటుడిని అధికారులు ప్రశ్నించారు.బుధవారం రాత్రి పోలీసులు వచ్చారని గ్రహించిన చాకో తన హెూటల్ గది మూడో అంతస్తు కిటికీ నుంచి రెండో అంతస్తు టెర్రస్ పైకి దూకినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి ఆయన స్విమ్మింగ్ పూల్‌లోకి దూకి మెట్ల గుండా పారిపోయినట్లు సమాచారం. ఇక, విచారణ సమయంలో తలుపు వద్ద పోలీసు అధికారులు ఉన్నారని తాను గ్రహించలేదని, వారు తనపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న దుండగులు అని భావించానని, దీంతో తాను తప్పించుకున్నానని చాకో చెప్పినట్లు తెలుస్తోంది. కాగా, దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయన కాల్ డేటా రికార్డులు, సందేశాల హిస్టరీని సేకరించినట్లు సమాచారం. ఎర్నాకులం సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ సి జయకుమార్, నార్కోటిక్ సెల్ అసిస్టెంట్ కమిషనర్ కేఏ అబ్దుల్ సలాం నేతృత్వంలోని బృందం చాకోను విచారించింది.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

### అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం





సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.

## క్లైమాక్స్ లో కళ్యాణ్ రామ్..

# ప్రశంసలే ప్రశంసలు...

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీతో థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఆ సినిమాలో విజయశాంతి కీలక పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్ తో ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ మూవీ అందరినీ ఆకట్టుకుంటోంది. అయితే సినిమాలో కళ్యాణ్ రామ్, విజయశాంతి తల్లీ కొడుకులుగా నటించగా... వారిద్దరి మధ్య నడిచే డ్రామా ఫుల్ గా వర్కౌట్ అయిందనే చెప్పాలి. అదే సమయంలో మూవీలో క్లైమాక్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతీ ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో జూనియర్ ఎన్టీఆర్ చెప్పినట్లు.. సినిమాకు క్లైమాక్స్ మెయిన్ అసెట్. నిజానికి తల్లీకొడుకులు కలవడమనే క్లైమాక్స్ అందరూ ఊహించినదే. కానీ ఈ సినిమాలో డైరెక్టర్ ఊహించని ట్విస్ట్ చేశారు. దీంతో క్లైమాక్స్ మాత్రం ఎవరూ గెస్ చేయని రీతిలో ఉండి ఆకట్టుకుంటోంది. తల్లీకొడుకుల మధ్య బంధమంటే ఏంటో గొప్పగా చెప్పుకునేలా క్లైమాక్స్ మెప్పిస్తుందని అంతా చెబుతున్నారు. క్లైమాక్స్ కట్టిపడేస్తుందని అంటున్నారు. అదే సమయంలో కళ్యాణ్ రామ్ పై ఓ రేంజ్ లో ప్రశంసలు కురుస్తున్నాయి. క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ వేరే లెవెల్. తన కెరీర్ లోనే బెస్ట్ ఇచ్చారని చెప్పాలి. ఇప్పటికే పలు సినిమాలతో చెరగని ముద్ర వేసుకున్న ఆయన.. అర్జున్ సన్నాఫ్ వైజయంతి క్లైమాక్స్ తో ఎప్పటికీ సినీ ప్రియులకు గుర్తుండిపోతారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఏ హీరో కూడా ఆ క్లైమాక్స్ కు ఓకే చెప్పరని, కానీ కళ్యాణ్ రామ్.. మాత్రం ఎంతో కాన్ఫిడెంట్ గా నటించారని సినీ ప్రియులు చెబుతున్నారు. ఆయన నటించలేదని, జీవించేశారని కొనియాడుతున్నారు. అయితే క్లైమాక్స్ టైమ్ లో థియేటర్లో ఆడియన్స్ థ్రిల్ అవుతున్నారు. మరికొందరు కన్నీళ్లు కారుస్తున్నారు.



ఇంకొందరు చప్పట్లతో హెూరెత్తిస్తున్నారు. మొత్తానికి అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ అంతా ఒకెత్తు.. క్లైమాక్స్ మరో ఎత్తు.. అందులో కళ్యాణ్ రామ్ నటన ఇంకో ఎత్తు. బింబిసార తర్వాత మంచి హిట్ కోసం వెయిట్ చేసిన ఆయన.. ఇప్పుడు సాలిడ్ సక్సెస్ ను అందుకున్నట్లే. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో సినిమా మెప్పిస్తూనే ఉంది. క్లైమాక్స్ కు గాను కళ్యాణ్ రామ్ ప్రశంసలు అందుకుంటూనే ఉన్నారు.

# బాలయ్య-గోపిచంద్ కాంబోలో మరో మూవీ.. త్వరలోనే షూటింగ్



టాలీవుడల్ లో నందమూరి బాలకృష్ణ హవా మామూలుగా లేదు. ఈ వయసులోనూ వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ లు కొడుతూ బాలయ్య జోరు చూపిస్తున్నాడు. ఇటీవల బాబీ కొల్లు దర్శకత్వంలో బాలయ్య నటించిన డాకూ మాహారాజ్ సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీ తర్వాత మరోసారి మాస్ సినిమాతో రానున్నారు. డైరెక్టర్ గోపిచంద్ మలినేని బాలయ్యతో రెండో సినిమాను ప్రకటించారు. వీరి కాంబోలో వీర సింహారెడ్డి వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా బాలయ్యతో సెకండ్ మూవీ గురించి కీలక అప్డేట్ ఇచ్చారు గోపిచంద్. ప్రస్తుతం జాట్ మూవీ ప్రమోషన్ లో ఉన్న ఆయన మాట్లాడుతూ.. బాలకృష్ణతో మరో సినిమా చేయబోతున్నానని. జూన్‌లో షూటింగ్ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ మూవీ పూర్తైన తర్వాత 'జాట్ 2' చేయనున్నట్లు తెలిపారు. సెకండ్ పార్ట్.. మొదటి పార్ట్ కంటే మించి ఉంటుందని చెప్పారు. బాలీవుడ్ హీరో సన్నీ దేవోల్ హీరోగా తెరకెక్కిన 'జాట్' ఈ నెల 10న థియేటర్లలో విడుదలై మంచి కలెక్షన్స్ తో దూసుకుపోతోంది.